
# మినీ కథ



సురేష్ బర్త్‌డే ఆరోజు. సురేష్ స్నేహితులు కిషోర్, సాంబు, కోటిలింగం అతని బర్త్‌డే ఘనంగా జరగాలని పట్టుబట్టారు. వాళ్ళహడావుడికి తట్టుకోలేక హాస్టల్నుంచి వాళ్ళను తీసుకొని బయట పడ్డాడు సురేష్.

ముందుగా నల్గురూ కల్సిహోటలు తాజ్ వెళ్ళి నాల్గు సీట్లు ఖాళీగాఉన్న టేబిల్ ముందు కూర్చుని, సర్వర్ను పిల్చి నాల్గు ఇడ్లీకి ఆర్డరుయిచ్చారు. అంతలోనే సురేష్‌కు టాయిలెట్‌కు వెళ్ళాల్సివచ్చి, మిగతావాళ్ళకు ఆ విషయం సౌంజ్ఞద్వారా చెప్పి టాయిలెట్ వైపుకు నడిచాడు.

వచ్చిన పనిముగించుకుని తలెత్తి ఎదురు గోడపైకి చూసిన సురేష్‌కు దానిపై వ్రాసున్న నాల్గువాక్యాలు ఆశ్చర్యాన్ని కల్గించాయి. "హోటలు సీతా లాడ్జిలో రూమ్ నెంబరు ఎనిమిది వద్ద ఓ అందమైన అమ్మాయి మీ కోసంవేచిఉన్నది. గంటకు వంద." అని రాసుంది.

అది చదివి ఆశ్చర్యంలోంచి తేరుకోలేక సతమతమవుతూ గబగబ హోటలు లోపలి కెళ్ళి తన మిగిలిన ముగ్గురు స్నేహితులకు ఆ విషయం చెప్పి, వాళ్ళనుకూడ లాక్కెళ్ళి పోయి ఆ గోడపై రాసున్న దాన్ని చూపించాడు సురేష్.

దాన్నిచూసి ఆనందంతో ఈలలు వేశారు ముగ్గురు. వెంటనే ఆ అనుభవం ఏదో చూడాలని, ఆ సువర్ణావకాశం జారవిడ్చకూడదన్న తీర్మానానికివచ్చారు. అందరూ తమతమ దగ్గరున్నడబ్బు లెక్కచూసుకొన్నారు. వందరూపాయలు లెక్కకు అమ్మాయి ఖర్చుక్రింద తీసేయగా మిగిలిన డబ్బుమందు, విందుకు సరిపడ తేలింది.

అనుకొన్నచే తడవుగా హోటలులో టిఫిన్‌ముగించుకొని బయట పడి కావల్సిన వన్నీకొనుక్కొని, ఓ ఆటోలో సీతహోటలు చేరారు నల్గురూ. అందరూ మెట్లెక్కి పైకెళ్ళి రూంనెంబరు ఎనిమిదివద్దర ఆగారు. వాళ్లలో ఒకరు నెమ్మదిగా రూము గొళ్ళెం కొట్టారు. వెంటనే తలుపులు తెర్చుకొన్నాయి. తలుపు తీసిన అమ్మాయి అందాన్ని చూసేసరికి మూర్ఛపోయినంత పనయింది.

అజంతా శిల్పం సొగసు, ఎల్లోరా శిల్ప సౌకుమార్యం మూర్తీభవించిన ఆమెనుచూసి వాళ్ళు తమ అదృష్టానికి తెగ మురిసి పోయారు. తమకేముందు ఎవరోనోటతెర వాలాన్న సందిగ్ధంలో ఉండగా ఆఅమ్మాయే పల్కరించింది వాళ్ళని.

"హలో. నాపేరు రమ్య...మీరు—?" ఆగిపోయింది మధ్యలోనే.

"మేము...మే...ము...హో...ట...ల్ ...తా...జ్..." ధైర్యంచేసి అక్షరం అక్షరం ఒడిగా పల్కాడు సాంబు. అవునన్నట్లు మిగతా ముగ్గురుతలూపారు.

"అర్థమయింది...లోపలికిరండి" అని వెనక్కిజరిగింది రమ్య. నల్గురూ లోపలికి ప్రవేశించారు. రూము ఎంతో అందంగా ఉంది. డబుల్‌కాట్ బెడ్ ఎటాచ్డ్ బాత్‌రూమ్ శ్రేష్ఠమైన అగరొత్తులవాసన, రమ్య పూసుకొన్న ఫారిన్ సెంటు, అన్నీ కల్సి వాళ్ళని ఉక్కిరి బిక్కిరి చేయసాగాయి. నల్గురూ తాముతెచ్చినవి బల్లపై పెట్టికూర్చోబోయారు.

"ఎంతసేపు కాంట్రాక్టు. గంటనా, మధ్యాహ్నం దాకానా, రోజల్లానా" నిర్మొహమాటంగా అడిగింది రమ్య.

"గంటే" నల్గురుకల్సి ముక్తకంఠంతో బదులుచెప్పారు.

"అయితే అడ్వాన్సుయిచ్చేయండి" అందిరమ్య. సురేష్ ముందుగానే తన దగ్గర తీసిపెట్టుకొన్న డబ్బుని రమ్య చేతిలో

## రసా భాసం

పెట్టాడు. రమ్య ఆ డబ్బును తనపర్సులో దాచుకొంది. బట్టలు ఒక్కొక్కటే తీసే యటం మొదలుపెట్టింది రమ్య. సురేష్ గబ గబ బట్టలూడ తీసేశాడు. మిగతా వాళ్లు బయట వెయిట్ చేయసాగారు.

ఇంతలోనే సురేష్‌కి ఎవరో తలుపు కొట్టిన శబ్దమయింది. ఇద్దరు ఉలిక్కి పడ్డారు. అతని గుండెలు మామూలుగా కొట్టు కోవటం మానేసాయప్పుడు. ఆ సమయంలో తలుపు తీసే ధైర్యంలేదు. చివరికి రమ్యే తలుపుతీసింది.

ఎదురుగా కాకీడ్రెస్సులో యమ దూత ల్లాగా ఓ యస్సయి, ఓ కాన్‌స్టేబిల్ ప్రత్యక్ష మయ్యారు.

"ఉన్నఫళంగా బయటికిరండి" అరిచి, సంత పనిచేశాడు యస్సయి. డ్రాయర్ తోనే బయటికొచ్చాడు సురేష్. కానిస్టేబిల్ జేబులోంచి బేడీలుతీసి అతని చేతికితగిలించ డానికి సిద్ధమయ్యాడు.

వెంటనే సురేష్ తోపాటుసల్గురూయస్సయి కాళ్ళమీదపడి ఎలాగోలాగ వదిలిపెట్టమని బ్రతిమాలుకొన్నారు. బుద్ధిగడ్డి తిందన్నారు. ఇంకెప్పుడూ ఇలా చేయమన్నారు. అంత వరకూ ఏ పాపం ఎరగని ఒక్కేసారు. అలా చాలా సేపు బ్రతిమాలుకొన్నాక వాళ్ళ చేతి గడియారాలు, వంటిపై బట్టలుమాత్రం లాక్కొని వాళ్ళ అలానే పారిపోవడానికి అనుమతించాడు యస్సయి.

చావుతప్పి కన్నులొట్టపోయినంతపనై బయట పడారు నల్గురూ.

"వెర్రి వెధవలు... ఈమధ్య బొత్తిగా ఆదాయంలేక ఎంతోఇబ్బందితో బాధపడే మనమే ఆ హోటల్ టాయిలెట్ గోడపైన అలారాయించామని వాళ్లూహించ లేదు." అన్నాడు యస్సయివేషంలో ఉన్న ఓ పెద్ద సైజు గూండా, కానిస్టేబిల్ వేషంలో ఉన్న వాడి శిష్య శిఖామణితో. కానిస్టేబిల్ వేషంలో ఉన్నతనూ, రమ్య, పారిపోతున్న సురేష్ మిత్రుల్ని చూసి పొట్టచెక్కలయ్యేల్లా నవ్వు కొన్నారు.

—గిరిజా నారాయణ్
(హైదరాబాద్)

ప్రవంతి నెం: 19లో 'మీరేం చేస్తారు'లో ఇచ్చిన

తెలుగు సినిమా పరిశ్రమని జాతీయం చేయడానికి సలహాలిమ్మని ప్రభుత్వం మిమ్మల్ని కోరితే.

*విషయానికి ఎన్నికైన సమాధా నాలు. మొదటి ఇద్దరికి ఒక్కొక్క రికి పదిరూపాయలు పారితోషికం.*

• తెలుగు ప్రజా చలనచిత్ర మండలి అని స్థాపించి దానికి ఛైర్మన్‌గా అన్నగారిని వైస్ ఛైర్మన్‌గా నేను ఉంటి. చిత్రాల నిర్మాణం మొదలుపెడతాం. ప్రస్తుతం ఉన్నవారిలో మంచి అనుభవం, మా పార్టీని బలపరచే వారిని "డైరెక్టర్స్" మొదలగు పోస్టులలోనియమించి వారికి ప్రభుత్వ స్కేళ్ళ ప్రకారం జీతనాలను ఇప్పిస్తాం. ప్రభుత్వ కార్యాలయాలలో చాలామందికి సరిపడనంత పనిలేనందు వల్ల వారిని డిప్యుటేషన్ మీద తీసు కొంటాం. "పచ్చకార్డులు" కలవారికి 50 /· రిబేటు ఇప్పిస్తాం. ఫెస్టివల్ 80 / 15 సం॥ల లోపు యువతీయువ కులకు "తెలుగు ఉచిత చలనచిత్ర ప్రదర్శన పథకం" క్రింద వారానికి ఒకసారి ఫ్రీగా చూపిస్తాం. సినిమాలు సరిగా ఆడకపోతే. ప్రభుత్వ ఉద్యోగు లందరూ తప్పనిసరిగా నెలకు రెండు సినిమాలు చూడాలని కంపల్సరీ చేస్తాం.

—టి. నారాయణచౌదరి
ఎం.ఎ.పిఇ (ఐ) లిమిటెడ్
ఆటోనగర్, విశాఖపట్నం-530012

•• మొదట నిర్మాతలందర్ని ఎం.ఎల్.ఎ లను చెయ్యాలంటాను. నిర్మాణ సంస్థ లను రద్దుచేసి. నిర్మాణ మండలాలను ఏర్పరచాలి. కమర్షియల్ సినిమాలు మాని. ప్రభుత్వ సంక్షేమ పథకాలనే సినిమాలుగా తీయాలి. ఆకుపచ్చ కార్డు లున్న ప్రతివారికి ప్రతి ప్రదర్శనకి సబ్సిడీ ఇవ్వాలి. రచన, నటన, డైరెక్షన్, ఫొటోగ్రఫీ, సంగీతం. తదితర రంగాలలో, స్ట్రిక్ట్‌గా రిజర్వేషన్ అమలు జరపాలి. సిబ్బంది జీతాలకోసం సమ్మెచేస్తే "వాసా"ని ప్రయోగించే అవకాశం ఉంచుకోవాలి. ప్రతి నటుడూ విధిగా అధికారపార్టీకి ఎన్నికల ప్రచా రం చెయ్యాలి.

—బి. ధర్మారావు
ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడవులదీవి
నిజాంపట్నం మండలం 522260

# మీరేం చేస్తారు!

• నాలుగు రోజుల వ్యవధి కావాలనిచెప్పి. వెంటనే మద్రాస్ చెక్కేసి, హీరోలకి, నిర్మాతలకి, దర్శకులకు తెలియచేసి జాతీయాన్ని ఆపాలంటే కొంత ఖర్చు అవుతుందని చెప్పి. లక్షలకు లక్షలు పోగుచేసుకుంటాను.

—యం.యస్.యన్. మూర్తి
[షాద్‌నగర్]

• ముందు నన్ను సూపర్ హీరోని చేయ మంటాను. ఆతరువాత సూపర్‌హీరోగా అనేక సాంఘిక, పౌరాణిక, జానపద చిత్రాల్లో నటించి, అనేక చిత్రాలు నిర్మించి, దర్శకత్వం వహించి గబ గబా కోట్లు గడించేస్తాను

—డి.యస్. రాజు [శ్రీహరిపురం]

## ఫర్ యువర్ ఇన్ఫర్మేషన్

వీరి పూర్తి పేర్లేంటో మీకుతెలుసా?

1] సుమతి (శతకకారుడు) 2] తిరుపతి వేంకట కవులు 3] గోరా 4] చలం 5] బుచ్చిబాబు 6] ఉషశ్రీ 7] ల్లాదేవి 8] వ.పా. 9] యం.వి.యల్. 10] ఎం.డి. సౌజన్య.

తెలీకపోతే 30వ పేజీ చూడండి.

పంపినవారు: పాలకుర్తి అనూరాధ
(లక్సెట్టిపేట్)

